మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

కాలరాత్రి అలంకరణతో వనదుర్గమ్మ

పూజలు చేస్తున్న మాదవానందస్వామి

పాపన్నపేట, అక్టోబరు 21, ప్రభాతవార్త: దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడుపాయల వన దుర్గా భవాని మాత ఆలయంలో శనివారం అమ్మవారిని ముదురు నీలం రంగు వస్త్రాలతో కాలరాత్రి (శ్రీదుర్గాదేవి) అలంకరణలో అందంగా అలంకరించి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని గోకుల్ షెడ్‌లో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని సైతం కాలరాత్రి అమ్మ వారిగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి రంగంపేట పీఠాధిపతి మాధవానంద స్వామి చేరు కోగా ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్, అలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో మాధవానంద స్వామి అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి దర్శించుకున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు (అన్నదానం) అందుకున్నారు.

జిల్లా ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు : మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లా ఆడపడుచులకు మంత్రి హరీష్‌రావు శనివారం బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎంగిలి పూల బతుకమ్మతో 9 రోజుల పాటు తిరొక్క రంగులతో అడపడుచులు జరుపుకొని బతుకమ్మ పండగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు, ఔన్నత్యానికి ప్రతీకను చాటి చెప్పారని సద్దుల బతుకమ్మ(పెద్ద బతుకమ్మ) పండగను వేడుకగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అడప దుచుల ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. దేశంలోనే పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ప్రతి యేటా అడపడుచులకు బతుకమ్మ చీరలను కానుకగా అందిస్తున్నామన్నారు. మన పండుగ, మన సంస్కృతిని చాటే చెప్పే పండుగను గొప్ప కుటుంబం సమేతంగా అనందోత్సాహాలతో జరుపుకోవాలని సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి

పోలీసు అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న కలెక్టర్ రాజర్షిషా, చిత్రంలో ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, సంగారెడ్డి ఎస్‌పి చెన్నూరి రూపేష్

పోలీసు అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

పోలీసు అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పిస్తున్న ఎస్పీ చెన్నూరి రూపేష్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని.. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అన్నారు. సీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సం సందర్భంగా పోలీసు అమరవీరుల స్తూపానికి అయన పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించి మాట్లాడారు. ప్రజల రక్షణ, ధన, మాన ప్రాణాలను కాపాడడం కోసం పోలీసులు అహర్నిశలు కృషి చేస్తారని తెలిపారు. అమరులైన పోలీసు కుటుంబాలకు జిల్లా యంత్రాంగం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. శాంతిభద్రతలను కాపాడడం కోసం 24 గంటలు విధులు నిర్వహిస్తూ వారి జీవితాలను ప్రజలకు అంకితం చేస్తున్నారని..పోలీసుల పాత్ర సమాజానికి చాలా ముఖ్యమన్నారు. సీపీ శ్వేత తదితరులు మాట్లాడారు. అంతకు ముందు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు అందె శ్రీనివాస్, ఎస్.మల్లారెడ్డి, రామచంద్రరావు, సుభాష్‌చంద్రబోస్, ఏసీపీలు సురేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, రవీందర్ రాజు, ప్రసన్నకుమార్, పోలీసు అధికారులు రఘుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, భానుప్రకాష్, రవికు మార్, చేరాలు, రామకృష్ణ, గురుస్వామి, ధరణికుమార్, పూర్ణచందర్, రాజేష్, ప్రసాద్, కిరణ్‌రెడ్డి, నిర ంజన్, సురేష్, సాయి ప్రసాద్, రోహిత్, రంజిత్‌రెడ్డి, శ్రీకాంత్, పోలీసు అమర కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

అమర పోలీసుల త్యాగాలు మరవలేనివి

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 21, ప్రభాతవార్త: ప్రజల మాన, ధన, ప్రాణ రక్షణ కొరకు అహర్నిషలు కృషి చేస్తూ విధి నిర్వాహణలో ప్రాణాలు అర్పించిన అమర పోలీసుల త్యాగాలు మరువలేనివని జిల్లా ఎస్‌పి చెన్నూరి రూపేష్ అన్నారు. పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో స్మృతిపరేడ్ నిర్వహించి, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్‌పి రూపేష్ మాట్లాడుతూ 1959 సంవత్సరంలో అక్టోబరు 21న సిఆర్‌పియఫ్ ఎస్ఐ కరరమన సింగ్ నాయకత్వంలోని 20 మంది భారత జవాన్లు కలిసి లడక్ ప్రాంతంలో హాట్ స్ట్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ దొంగ దాడి చేసి 10 మందిని హతమర్చినట్లు విచా రం వ్యక్తం చేశారు.సంగారెడ్డి జిల్లాకు చెందిన నలుగురు వీర జవాన్లు సిర్గాపూర్ పోలీసు ఠాణాకు చెందిన జంగయ్య, సంగారెడ్డి పట్టణ పోలీసు ఠాణాకు చెందిన ఎల్లయ్య, జిన్నారం ఠాణాకు చెందిన సత్య నారాయణ, కంగ్టి ఠాణాకు చెందిన సురేష్)లు ఆయా సంఘటనలలో తీవ్రవాదులు, అసాంఘీక, సంఘ విద్రోహ శక్తుల దుశ్చర్యలకు బలి ఆయ్యారన్నారు. అమరవీరుల కుటుంబాల సంక్షేమం, వారికి ఆర్థిక పరమైన ప్రయో జనాలు చేకూరేలా సహకరించనున్నట్లు భరోసా కల్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ డాక్టర్ పి అశోక్, రాములు నాయక్, డియస్‌పిలు రమేష్‌కుమార్, రఘు, పురుషోత్తం, వెంకటరెడ్డి, ఎఆర్‌డియస్‌పి జనార్థన్, యస్‌బి ఇన్స్‌పెక్టర్ శివలింగం, విజయ్‌కృష్ణ, డీసీఆర్బీ ఇన్స్‌పెక్టర్ రమేష్, వెంకట కిషోర్, సంగారెడ్డి పట్టణ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఆర్ఐలు రాజశేఖర్, రామారావ్, హన్మిరెడ్డి, జిల్లా సిఐలు, అమర వీరుల కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
జిల్లా కలెక్టర్ రాజర్షిషా

మెదక్ అర్బన్, అక్టోబర్21 ప్రభాతవార్త: పోలీసు అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయమని, అమరులైన పోలీసు కుటుంబాలకు జిల్లా యంత్రాంగం ఎప్పుడూ అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆధ్వర్యంలో జిల్లా నూతన పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షిషా పోలీసు గౌవర వందనం సీన్వకరించిన అనంతరం జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్‌రెడ్డి, మెదక్ డీఎస్పీ ఫణీంద్ర, తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, శ్రీనివాసరావు, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్రబోస్, జిల్లా ఆర్ఐలు నాగేశ్వర్‌రావు, అచ్యుతరావు, జిల్లా సీఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, అధికారులు, సిబ్బంది తో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్ప గుచ్చాలు ఉంచి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆర్ఎస్ఐ భవనీ కుమార్ ఆధ్వర్యంలో స్మృతి పరేడ్ గౌరవ వందనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ పోలీసులు ప్రాణాలకు తెగించి ఎన్నో త్యాగాలు చేస్తూ వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయ మని, ప్రజల ధన, మాన రక్షణ గురించి నిరంతరం పనిచేస్తున్న పోలీసులను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని తెలిపారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమన్నారు. మెదక్ జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తరపున ఎప్పుడూ అండగా నిలుస్తామని తెలిఎపారు. జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అమరులైన పోలీసుల జీవితాలనే మనం మార్గదర్శకంగా, ఆదర్శంగా మలుచుకుంటూ ప్రజాసేవకులు, ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణకు పునరం కితం కావడం అన్నారు. త్యాగాలకు భయప డకుండా, వెనుకడుగు వేయకుండా రెట్టించిన సమరోత్సాహంతో అసాంఘిక శక్తులతో పోరాడి విజయాన్ని సాధించాలన్నారు. వీర మరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాలకు మానసిక బలాన్ని అందించడమే పోలీసు అమరవీరులకు అందించే నిజమైన నివాళి అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలు కలిసి అమరుల కుటుంబ సభ్యులను పేరు పేరునా పరామర్శించి చిరు కానుకలు అందజేసి ప్రభుత్వం తరపున వస్తున్న సంక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా 2023 సంవత్సరంలో విధి నిర్వహణలో మరణించిన అమరులైన 189 మంది అధికారులు, సిబ్బంది పేర్లు అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ చదివి వినిపించారు.

చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

వాహనాల తనిఖీ.. పట్టుబడ్డ రూ.2 లక్షలు

జహీరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీ ముమ్మరంగా సాగుతోంది. చిరాగ్‌పల్లి పోలీసు ఠాణా పరిధిలోని మాడ్గి చెక్ పోస్టు వద్ద శనివారం వాహనాలు తనిఖీ చేయగా మహారాష్ట్ర నుంచి హైద్రాబాద్ వైపు వెళుతున్న కారులో 2 లక్షల రూపాయలు పట్టుకున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న 2 లక్షల రూపాయలను డీసీఓకు అప్పగించినట్లు ఎస్ఐ నరేష్ వివరించారు.

ప్రగతి ప్రధాతకు పట్టం కడుదాం
గుమ్మడిదలలో గులాబీ గుబాలింపు.. భారీ బైక్ ర్యాలీ

పటాన్‌చెరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న స్థానిక శాసనసభ్యులు పటాన్‌చెరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గూడెం మహి పాల్‌రెడ్డి విజయంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గూడెం విక్రం రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్ర మైన గుమ్మడిదల చంద్రారెడ్డి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి విద్యార్థి యువత సోషల్ మీడియా కార్యకర్తల సమావేశానికి ఆయ న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఔటర్ రింగ్ రోడ్డు టోల్ గెట్ నుండి గుమ్మడిదల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గూడెం విక్రమ్ రెడ్డి మాటాడుతూ అసెంబ్లీ ఎన్నికలు అభివృద్ధి అవినీతికి మధ్య జరుగుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి నేతృత్వంలో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలుస్తుందన్నారు. నియోజకవర్గంలోని పల్లెలు, జాతీయ స్థాయి ఉత్తమ పంచాయతీలుగా అవార్డులు పొందుతున్నాయనడానికి ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. నిరుపేదల సంక్షేమ అభివృద్ధి మరింత ముందుకు వెళ్లాలంటే ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ పార్టీ విజ యానికి కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీకి వెన్నుముకైనా విద్యార్థి, యువత సోషల్ మీడియా కార్యకర్తలు సైనికుల వలే పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కుమార్‌గౌడ్, విజయభాస్కర్‌రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, గూడెం సంతోష్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ హుస్సేన్, నక్క వెంకటేష్ గౌడ్, సురేందర్‌రెడ్డి, గుమ్మడిదల గ్రామ సర్పంచి నరసింహారెడ్డి, మురళి రాజశేఖర్, వేణు, శ్రీనివాస్‌రెడ్డి, నరేం దర్‌రెడ్డి, స్వామి, దామోదర్‌రెడ్డి, శంకర్, ఆంజనేయులు, హను మంత్‌రెడ్డి, శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు యువజన విద్యార్థి సోషల్ మీడియా విభాగాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గూడెం విక్రంరెడ్డి

ఈ నెల 28న మెదక్‌కు మందకృష్ణ మాదిగ రాక

-ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్21 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మాదిగల విశ్వరూప మహా రథయాత్రలో భాగంగా మందకృష్ణ మాదిగ ఈ నెల 28న మెదక్ జిల్లా కేంద్రానికి రానున్నారని ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ఇంచార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ తెలిఎపారు. ఈ మేరకు శనివారం మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల విశ్వరూప మహా రథయాత్రలో జిల్లాలోని మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలతో పాటు సామాజిక న్యాయాన్ని, ఎస్సీ వర్గీకరణను సమర్థించే శ్రేయోభిలాషులు గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ సాధనకై ముందస్తు భవిష్యత్ ఉద్యమాలు, ప్రణాళికలు రూపొందించుకోవడానికి ఈ సభ వేదికగా జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, నూతనంగా ఏర్పడే ప్రభుత్వాలు మాదిగలకు ప్రధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మెజార్టీ మాదిగల ఓటర్ల ద్వారా ఓటమి లక్ష్యంగా సరైన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ నాయకులు మాసాయిపేట యాదగిరి, ఊసన్న గళ్ల మురళి మాదిగ, జిల్లా నాయకులు అస్తరి గల్ల బాలరాజ్ మాదిగ, చెట్లపల్లి యాదగిరి, మాధవ్ మాదిగ, సరి గల పరశురాముడు మాదిగ, సంజీవ్, ప్రభాకర్, ప్రవీణ్, దాసు పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న మేకల కనకయ్య

మర్కుక్, అక్టోబర్ 21 (ప్రభాతవార్త): దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని పాములపర్తిలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారిని శనివారం బిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ పలువురు నాయకులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. శ్యామ్‌సుందర్, ఉప్పరి నర్సింగరావు, వెంకటేష్, కార్తిక్, శంకర్, చారి పాల్గొన్నారు.

దుర్గామాత అమ్మవారిని దర్శించుకుంటున్న కనకయ్య

జోరందుకున్న జంపింగ్ పాలిటిక్స్

- అందోలులో ఆయా రామ్‌గయే రామ్
- ఖండువాలు మారుస్తున్న పార్టీల నాయకులు, క్యాడర్లు
-నేడు కాంగ్రెస్, బిఆర్ఎస్‌లోకి చేరికల జోరు

మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు (ఫైల్)

పుల్కల్, అక్టోబరు 21, ప్రభాతవార్త: శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అందోల్ నియోజకవర్గంలో రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. పార్టీలో కొనసాగుతున్న నాయకులు రానున్న రోజుల్లో ఎవరుఎటు పోతున్నారో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆయా రాయా రాం, గయే రాం అన్నట్లుగా పార్టీల జంపింగ్‌లు అందరిని కలవరపెడుతున్నాయి. ఈ పాటికే ఆయా పార్టీల శ్రేణులు పార్టీలు మార్చి ఖండువాలు కప్పుకున్నారు. ఆదివారం ఆయా పార్టీలకు చెందిన నాయకులు పార్టీ కార్యకర్తలతో కలిసి పార్టీలు జంప్ చేసేందుకు తగు ఏర్పాట్లు సిద్ధమయినట్లు తెలుస్తోంది. రేగోడు మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటిసి సభ్యులు రాజేందర్ పాటిల్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం మరవక ముందే అదే మండలంలో బిఆర్ఎస్‌కు మరషాక్ తగలనుంది. రేగోడ్ సొసైటీ వైస్ చైర్మన్ రాధా కిషన్ నేతృత్వంలో రేగోడు, మర్పల్లితో పాటు ఇతరాత్ర గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ మద్దతు రాదులైన మున్నూరు కాపు సంఘం కుటుంబ సభ్యులందరూ మాజీ ఉప ముఖ్య మంత్రి దామోదర్ రాజనర్సింహా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు సన్నహాలు మొదలయ్యాయి. ఇదిలా ఉండగా అందోలు మండలం అల్మాయిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మద్దతు దారు సర్పంచ్ బాలమణి రవిశంకర్ తన అనుచరులతో కాలిసి ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు తగు ఏర్పాట్లు చేసుకున్నారు.

బుజ్జగింపులు షురూ...

కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వారి వారి పార్టీలను మారుతుండటంతో ఇరు పార్టీలకు చెందిన ముఖ్య నాయకుల్లో అలజడి మొదలయింది. పార్టీలు మారుతున్న ఆరిని బెజ్జగించేందుకు ద్వితీయ శ్రేణి నాయకులను ఇది వరకే రంగంలోకి దింపినా ప్రయోజనం లేకపోవడంతో స్వయంగా వారే రంగంలోకి దిగుతున్నారు. పార్టీ మరుతున్న నాయకులకు ఫోన్‌లు చేసి బుజ్జగిస్తున్నారు. గతంలో జరిగిన విషయాలను పక్కన పెడదామని, ఇక నుంచి కలిసి పనిచేసుకుందామని, పార్టీ మారొద్దంటూ నచ్చజెబుతున్నారు. దీంతో కొందరు పార్టీ మారేందుకు వెనుకడుగు వేస్తుండగా మరి కొందరు ససేమిరా అంటూ పార్టీల్లో చేరేందుకు సిద్ధమయ్యారు.

కాం గ్రెస్ పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న దృశ్యం

అభివృద్ధికి గ్యారెంటీ కాంగ్రెస్
మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

కొహేడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త : రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ అని తాము ఇచ్చిన గ్యారెంటీ కార్డులతో బిఆర్ఎస్ భయపడుతుందని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని తంగళ్లపల్లిలో అయన శనివారం పర్యటించి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీ కార్డులలోని హామీలను తప్పక అమలు చేస్తామని తమ హామీలను బిఆర్ఎస్ కాపీ కొడుతుందన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూంలు కేటాయించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ అవినీతిని బయటకు తీసిఇ ఆ డబ్బును ప్రజాసంక్షేమానరికి వినియోగిస్తామన్నారు. హుస్నాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థియే బరిలో ఉంటారని తెలిపారు. హుస్నాబాద్ అభివృద్ధిని ఎమ్మెల్యే సతీష్‌కుమారు పట్టించుకోవడం లేదన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తామని నేటికి పరిష్కరించలేదన్నారు. 2014లో కుర్చీ వేసుకొని ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పిన సిఎం కెసిఆర్ నేటి వరకు కూడా ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ హయాంలో స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి పనులను ప్రారంభించారని గుర్తు చేశారు. అయన వెంట పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తాం : నరేందర్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

పటాన్‌చెరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త : గుమ్మడిదల మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు నరేందర్‌రెడ్డి శుక్రవారం తన అనుచరులతో కలిసి ఆ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో భారీ ఎత్తున సభ కార్యాక్రమాన్ని ఏర్పాటు చేసి సుమారు 500 మంది అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చెరారు. ఈ సందర్భంగా వీరందరిని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికార మదంతో ఇప్పటివరకు ఇచ్చిన ఏ ఒక్క హామిని నెరవేర్చలేదని, ప్రజలను మభ్యపెట్టడానికి కోత్త పథకాలు తీసుకోస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను తప్పి బీఆర్ఎస్ పార్టీ గ్రూప్ రాజకీయాలతో ఆత్మగౌరవం చంపుకుని ఆ పార్టీలో పనిచేయలేనన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తిసుకోచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి టిడిపి మండల అధ్యక్షులు చిన్న పాపాని రాములు గౌడ్, మండల యువత అధ్యక్షులు శ్రావణ్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గ్రామవార్డు సభ్యులు అతినారం రాము, సీనియర్ నాయకులు మేకల యాదగిరి, మాజీ గ్రామ యూత్ అధ్యక్షులు కవ్వం రవీందర్‌రెడ్డి, టిడిపి గ్రామ యూత్ అధ్యక్షులు అమ్మగారి ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ మాజీ మండల యూత్ అధ్యక్షులు పడమటి రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నిమ్మ సంతోష్‌రెడ్డి, టిడిపి బిసిసెల్ అధ్యక్షులు మహేష్ కుమార్, ఆయా పార్టీకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మండల అధ్యక్ష్ఉలు నర్సింగరావు, వడ్డెక్రిష్ణ, ఎంపీపీ రవీందర్, ఎంపీటీసీ నాగెందర్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, వైస్ ప్రసిడెంట్ వెంకటేష్, మైపాల్‌రెడ్డి, నరసింహా రెడ్డి, బాలక్రిష్ణగౌడ్, శ్రీను, సర్పంచి నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం
దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి : శ్రీనివాస్‌రెడ్డి

మిరుదొడ్డి, అక్టోబర్ 21, ప్రభాతవార్త :

బిఆర్ఎస్ సర్కారు 9 యేండ్ల పాలనలలో దుబ్బాకు ఒరగబెట్టిందేమిలేదని..త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రజలే గణపాఠం చెబుతారని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం అయన మండల కేంద్రంలో పర్యటించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. రెండు సార్లు ఎంపిగా గెలిచిన ప్రభాకర్‌రెడ్డి, ఉప ఎన్నికల్లో దుబ్బాక ఎమ్మెల్యేగా గెలుపొందిన రఘునందన్‌రావు దుబ్బాక నియోజకవర్గంలో చేసింది శూన్యమన్నారు. బిఆర్ఎస్ పాలనలో దుబ్బాక మరో 20 యేండ్లు వెనక్కు పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అరు గ్యారెంటీలను తప్పకుండ అమలు చేస్తామన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిలకు గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు మద్దెల రాజేశం, అక్కపల్లి బాలనర్సాగౌడ్, పాతూరు వెంకటస్వామిగౌడ్, నేరళ్ల కిష్టయ్య, మద్దెల మహేష్‌తో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

గజ్వేల్‌లో సిఎం కెసిఆర్ ఓటమి ఖాయం :

ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

-తహసీల్దార్ వెంకటేష్,దానయ్య,ఎస్ఐ శంకర్

సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

బొంరాస్‌పేట్,అక్టోబర్21,ప్రభాతవార్త ;

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పి కార్యలయంలో అక్టోబర్ 21న నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో బొంరాస్‌పేట్ ఎస్ఐ శంకర్ పాల్గొని విధి నిర్వహణలో నిస్వార్థంగా వారు చేసిన సేవలను గుర్తుచేస్తూ పోలీస్ అమర వీరుల స్థూపం దగ్గర గౌరవ వందనంతో నివాళులు అర్పించారు.అనంతరం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ అవరణలో బొంరాస్‌పేట్,దుద్యాల్ మండలాల తహసీల్దార్లు వెంకటేష్, దానయ్య,ఎంపిఓ పాండునాయక్,సిబ్బంది అధ్వర్యంలో జిల్లా ఎస్పి ఆదేశాలతో రెండు మండలలాలకు చెందిన వివిధ పార్టీల ముఖ్యనాయకులు,జడ్‌పిటీసి,ఎంపిటీసిలు,సర్పంచ్‌లతో అన్ని పార్టీల నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడపత్రికలు,జెండాలకు అనుమతులు తీసుకోవాలని,ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు అధికారులకు సహకారించాలని తహసీల్దార్లు,ఎస్ఐ కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవిచారి,పోలీస్ సిబ్బంది,వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

-సొసైటి డైరెక్టర్‌తో పాటు మాజీ వైస్‌చైర్మెన్, మాజీ సర్పంచ్‌లు రాజీనామా

-డీసీసీబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

పెద్దేముల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీకి పలువురు నాయకులు మూకుమ్మడి రాజీనామా చేయడంతో ఆ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. బిఆర్ఎస్‌లో తమకు సముచిత స్థానం లభించ డంలేదని నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి డీసీసీబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత సోసైటి డైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ ఉపాద్యాక్షులు జితేందర్‌రెడ్డి, మారెపల్లి మాజీ యంపిటిసి కొమ్ము గోపాల్‌రెడ్డి, కందనెల్లి మాజీ సర్పంచ్ మధుసుధన్‌రెడ్డి, జనగాం విజయకుమార్, మాజీ ఉప సర్పంచ్ శివకుమార్, మంబాపూర్ మాజీ యంపిటిసి భర్త గంగసారం క్రిష్టారెడ్డి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు జి.హర్షవర్ధన్‌రెడ్డి, వార్డు సభ్యులు యేసు, లాజర్, ఖానాపూర్ నాయకులు గోపాల్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు శనివారం బిఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్‌లో తమకు తగిన గుర్తింపు లేకపోవడం వల్ల తాము ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు చెప్పారు. మండల స్థాయిలో ఉన్న తమను గ్రామ స్థాయికి దిగజార్చరని ఆందోళన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మెనిపెస్టో నచ్చినందున తామూ ఆ పార్టీలో చేరుతున్నామని అన్నారు. తాము ప్రజా సేవ చేసేందుకు బుయ్యని మనోహర్‌రెడ్డి అధ్వర్యంలో పనిచేసి మండలం నుంచి కాంగ్రెస్‌పార్టీకి 5 వేల మెజార్టీ సాధించి తీరుతామని శపథం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి రియాజ్, మాజీ జడ్‌పిటిసి అంజయ్య, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి సీనియర్

మనోహర్‌రెడ్డితో మర్యాద పూర్వకంగ కలిసిన బిఆర్ఎస్ నాయకులు

నాయకులు ఉప్పరి మల్లేశం,కుర్వ మల్లేశం,శ్రీనివాస్‌రెడ్డి,వీరేశంగౌడ్ పాల్గొన్నారు.

మాయ మాటలతో ప్రజలను మోసం చేయడంలో కేసిఆర్‌ది ప్రథమ స్థానం

-డీసీసీబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి

మాయ మాటలతో ప్రజలను మోసం చేయడంలో సిఎం కేసిఆర్‌ది ప్రథమ స్థానం అని డీసీసీబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన పలువురు నాయకులను ఆయన మర్యాద పూర్వకంగా కలిసి కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నష్టపోతున్న ఆలోచించకుండా ప్రత్యేక తెలంగాణను ఇచ్చిన ఘనత సోనియాదేనని అన్నారు. నీళ్ళు,నిధులు, నియామకాలు ఇస్తారని ఆశపడి కేసిఆర్‌ను సిఎం చేస్తే ప్రజల ఆశలను వమ్ము చేసారని విమర్శించారు. దళిత సిఎం, మూడెకరాల భూమి, డబుల్‌బెడ్ రూం ఇండ్లు, రుణమాఫీ, కరెంటు తదితర విషయాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. నకల్ మార్నెకు అకల్ రహేనా అన్న చందంగా బిఆర్ఎస్ కాంగ్రెస్ పథకాలను కాపి కొట్టారని ఎద్దేవా చేశారు. యువ వికాసం, గృహలక్ష్మి, గ్యాస్ ధర తగ్గింపు, ఆరొగ్య శ్రీ, రుణమాఫీ తదితర పథకాలతో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. మన జిల్లాకు చెందిన రేవంత్‌రెడ్డి సిఎం కావడంతో సిరిసిల్లా, గజ్వెల్, సిద్దిపేట మాదిరిగా వికారాబాద్ జిల్లా అభివృద్ది చెందుతుందని భరోసా ఇచ్చారు. డిసెంబర్ 9న పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సిఎంగా ప్రమాణం చేస్తారని, ఆరు గ్యారెంటీలపై తొలి సంతకం చేస్తారని అన్నారు. సీనియర్ నాయకుల సూచనల మేరకు తాను నడు చుకుంటానని, ప్రజల ఆదరణ చూస్తుంటే తాండూరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురువేయడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కార్యకర్తలు, పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషిచేసి కాంగ్రెస్ విజయంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు ఇంటింటికి ప్రచారం చేయాలి : సురేందర్ రెడ్డి

అన్నోజిగూడలో బీఆర్ఎస్ మ్యానిమేస్టో పత్రాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, చైర్మన్ కొండల్ రెడ్డిలు.

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను బూత్ కమిటీ సభ్యులు ప్రచారం చేయాలని మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో బీఆర్ఎస్ బూత్ కమిటీ సభ్యుల సమావేశం శనివారం జరిగింది. మున్సిపల్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు బీఆర్ఎస్ మేనిఫేస్టో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఇంటింటికీ తిరిగి మంత్రి మల్లారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాల్సిందిగా బూత్ కమిటీ సభ్యులు ప్రచారం చేయాలని సూచించారు. మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంటు గొంగళ్ల బాలేశ్ కురుమ, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, కౌన్సిలర్స్ సింగిరెడ్డి సాయిరెడ్డి, సుర్వి రవీందర్ గౌడ్, బి. హరిప్రసాద్ రావు, నాయకులు సుర్వి శ్రీనివాస్, మోటుపల్లి శ్రీనివాస్, అబ్బవతి నర్సింహ, బి. జగన్‌మోహన్ రెడ్డి, నర్రి కాశయ్య, ఆకిటి బాల్‌రెడ్డి, బొక్కా బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎవరు బీఆర్ఎస్‌ను వీడినా రోహిత్‌రెడ్డి గెలుపు ఖాయం

- మాజీ మర్కెట్ కమిటీ చైర్మన్ విఠల్‌నాయక్

తాండూరు, అక్టోబరు 21, ప్రభాతవార్త :

తాండూరు నియోజకవర్గంలో ఎంతమంది నాయకులు బీఆర్ఎస్ పార్టీని వీడినా ఎన్నికల్లో గెలుపు మాత్రం రోహిత్‌రెడ్డిదే అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్‌నాయక్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన పథకాలన్ని బోగస్ అని.. బీఆర్ఎస్ ప్రకటించిన పథకాలే అభివృద్ధి, సంక్షేమానికి నిదర్శనమని చెప్పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ హవా కొనసాగుతుందని తెలిపారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. పార్టీలు మారినా మ్చుటగా మూడో సారి కేసీఆర్ సీఎం అవ్వడం ఖాయమని... తాండూరులో రెండో సారి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కౌరవులందరు ఏకమైనా పాండవులే గెలిచారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హవా కొనసాగుతుందని ప్రజలను మభ్యపెట్టాని చూస్తున్నారని విమర్శించారు. ఎవరెన్ని ఎత్తులు వేసిన సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షమాన్ని, అభివృద్ధిని చూసే ప్రజలు ఓటు వేస్తారని తెలిపారు. తాండూరులో ఎంతమంది పార్టీ మారినా రోహిత్‌రెడ్డికి ఎలాంటి నష్టం లేదని, రోహిత్‌రెడ్డి ప్రజల మనిషని.. ఆయనను తాండూరు ప్రజలు గెలిపించుకుంటారని విఠల్‌నాయక్ అన్నారు.

గడప గడపకు కాంగ్రెస్

-ఇంటింటి ప్రచారం చేపట్టిన కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి

చౌడాపూర్ అక్టోబర్21,ప్రభాతవార్త :

పరిగి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,డిసిసి అధ్యక్షుడు టి. రామ్మోహన్ రెడ్డి మండల పరిధిలోని పలు గ్రామాలలో గడ పగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొని ఆరు గ్యారంటీల పథకాలను ప్రజలకు వివరించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో,కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి సమక్షంలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.చౌడపూర్,మందిపాల్,వీరాపూర్,విఠలాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గ్యారంటీ అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తామని తెలిపారు.కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల ఆసరా పింఛన్ ,500లకే గ్యాస్ సిలిండర్,ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం,రైతు భరోసా ద్వారా రైతులకు ,కౌలు రైతులకు ఎకరానికి రూ.15 వేలు,వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు వరి పంటకు 500 బోనస్,గృహ జ్యోతి,ఇందిరమ్మ ఇల్లు,యువ వికాసం,విద్యార్థులకు చేయూత వంటి అనేక రకాల సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందుతాయని ,కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రామ్మోహన్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు...ఈకార్యక్రమంలో నాయకులు భీమ్ రెడ్డి,నరసింహ నాయక్,దామోదర్ రెడ్డి,శివరాం నాయక్,గోపాల్ నాయక్,సలీం,ఉమాపతి రెడ్డి,శశిధర్ రెడ్డి,చాకల్ పల్లి సర్పంచ్ రాములమ్మ,శేఖర్,రాము,పార్టీ కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బూత్‌స్థాయిలో ప్రతి కార్యకర్త పనిచేస్తేనే విజయం తథ్యం

- కర్ణాటక రాష్ట్ర సంఘటన మంత్రి రాజేష్

- షాద్‌నగర్‌లో బీజేపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న కర్ణాటక రాష్ట్ర సంఘటన మంత్రి రాజేష్

షాద్‌నగర్, అక్టోంబర్ 21, (ప్రభాతవార్త) :

బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తేనే ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని, అందుకు అందరు కలిసిమెలిసి పనిచేయాలని కర్ణాటక రాష్ట్ర సంఘటన మంత్రి రాజేష్ అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని ఏబీ కాంప్లెక్స్‌లో బీజేపీ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ టంగుటూరి విజయ్‌కుమార్ అధ్యక్షతన బీజేపీ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్ర సంఘటన మంత్రి రాజేష్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, తదితర బీజేపీ నాయకులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రాజేష్ మాట్లాడుతూ... సమిష్టిగా పనిచేసిన చోట విజయం తప్పక వరిస్తుందని, ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో విజయం సాధించినప్పుడే ఎమ్మెల్యే అభ్యర్థి విజయం సాధిస్తారని ఆయన అన్నారు. కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో కార్యకర్తలు ప్రచారానికి పరిమితం అయి ఇంటింటికి వెళ్లలేకపోవడం వల్లనే బీజేపీ విజయం సాధించలేకపోయిందని, ఇక్కడ అలా జరగడానికి విలులేదని, అందరు కలిసికట్టుగా పనిచేయాలని, ప్రజలకు డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే కలిగే ప్రయోజనాల గురించి పూర్తిగా వివరించాలని ఆయన సూచించారు. అదేవిధంగా టీచర్ ఎమ్మెల్సీ ఎవీఎన్‌రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సార్లు ఇండిపెండెంట్‌గా పోటీచేస్తే గెలుపొందలేదని, కానీ బీజేపీ పార్టీ తరుపున పోటీ చేస్తే కార్యకర్తలు కలిసి కట్టుగా పోటీ చేసి గెలిపించారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేస్తారని వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్కనర్సింహ్మారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవల్లి ఆశోక్‌గౌడ్, జిల్లా వైస్ ప్రసిడెంట్ భూపాలచారి, జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్ గుప్త, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చెంది మహేందర్‌రెడ్డి, ఏపీ మిథున్‌రెడ్డి, పాల మూరు విష్ణువర్ధన్‌రెడ్డి, పాతపల్లి కృష్ణారెడ్డి, కొప్పుల రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బూత్ కమిటీల ఎన్నిక

బూత్ కమిటీల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటిసి దశరథ్‌నాయక్

కడ్తాల్,అక్టోబరు 21 ప్రభాతవార్త :

కడ్తాల్ మండల కేంద్రంలోని కర్కల్‌పహాడ్ 165 బూత్ కమిటిని గోవిందాయపల్లి 169 బూత్ కమిటి వాసుదేవ్‌పూర్ 170 బూత్ కమిటిని శనివారం ఎన్నుకున్నారు. అదేవిధంగా మండలంలోని అతిపెద్ద గ్రామ పంచాయతీ ముద్విన్‌లో 206, 207,208 బూత్ కమిటీలను మండల జడ్పీటిసి దశరథ్ నాయక్ సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జడ్పీటిసి మాట్లాడుతూ బూత్ కమిటీలో పదిమంది సభ్యులు ఉంటారని, ప్రతి ఒక్కరు పార్టీ గురించి కష్టపడి ప్రతి ఇంటితలుపు తట్టి బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని అదేవిధంగా మన పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని బూత్ కమిటి సభ్యులుగా ఎన్నికైన వారికి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. సంక్షేమ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి ప్రతి కుటుంబానికి మన సంక్షేమ పథకం అందించి మనము ఓటు అడగడానికి అన్ని విధాలుగా అర్హులమని మాట్లాడడం జరిగింది. ప్రతి కార్యకర్త ఒకరిని ఒకరు సమన్వయం చేసుకుని రాబోయే ఎన్నికలలో మన పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్‌ని అధిక మెజార్టీతో గెలిపించి మంత్రిగా చూసేవరకు మనమందరం కలిసికట్టుగా ఐకమత్యంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంబాల పరమేష్, ఆమనగల్లు, కడ్తాల్ ఉమ్మడి మండలాల పిఏసిఎస్ ఛైర్మన్ గంప వెంక టేష్‌గుప్తా, వైస్ ఎంపిపి ఆనంద్, కర్కల్‌పహాడ్ ఎంపిటిసి లచ్చిరామ్‌నాయక్, మండల రైతు కో ఆర్డినేటర్ జోగు వీరయ్య, కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి, కడ్తాల్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్‌గుప్తా, గోవిందపల్లి ఉపసర్పంచ్ ఎల్లాగౌడ్, నాయకులు అంజినాయక్, సిహెచ్ మహేష్, బూత్ కమిటి సభ్యులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌ల, గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సాగుతున్న దేవినవరాత్రి ఉత్సవాలు

అమ్మవారికి పూజలు చేస్తున్న దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు

ఆమనగల్లు, అక్టోబర్21, ప్రభాతవార్త:

ఆమనగల్లు మండల కేంద్రంలో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్దలతో అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలతో మొక్కులు చెల్లించుకుంటున్నారు. శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో దసర శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం నాటికి 6వ రోజుకు చేరుకున్నాయి. శ్రీలలితాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అలాగే సత్యనారాయణస్వామి వ్రతం చేయగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. ఆలయ పూజారులు మంత్రోచ్ఛరణల మధ్య నవరాత్రి ప్రత్యేక పూజలు గావిస్తుండగా, చుట్టు ప్రక్కల ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణంతో విరిజిల్లుతున్నాయి. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త పర్యవేక్షణలో ఉత్సవాలు దిగ్విజయంగా సాగుతున్నాయి. మహిళలు, పురుషులు, చిన్నారులు, వృద్దులు అధిక సంఖ్యలో ఉత్సవాలకు తరలివస్తుండగా, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ ఉపాధ్యక్షుడు బికుమాండ్ల పాండయ్య, ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల నర్సింహ్మాగుప్త, కోశాధికారి బికుమాండ్ల శ్రీనివాస్‌గుప్త, కొర్వి వెంకటయ్యగుప్త, కండె సత్యంగుప్త, బికుమాండ్ల కృష్ణయ్య, విడియాల ప్రసాద్, కండె వెంకట్, శ్యాంసుందర్, కర్నాటి కృష్ణయ్య, కొట్ర మల్లేశ్‌గుప్త, దొంతు సత్యం, దొంతు విశ్వనాథం, నర్సింహ్మాగుప్త తదితరులు ఉన్నారు.

శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో 6వరోజు పూజలు చేస్తున్న భక్తులు

దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో....

ఆమనగల్లు పట్టణంలోని శ్రీనివాసకాలనీలో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్దల మధ్య కన్నుల పండువగా జరుగుతున్నాయి. దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. నిత్యపూజలు, ప్రత్యేక కార్యక్రమాలతో అమ్మవారి నామస్మరణ మారుమ్రోగుతుంది. దుర్గాదేవిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున మండపం వద్దకు తరలివస్తున్నారు. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన మండపం అందరిని ఆకట్టుకుంటుంది. గత ఆరు సంవత్సరాలుగా ఇక్కడ దేవి నవరాత్రి ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహిస్తుండగా, ఈఏడాది కూడా అందుకు రెట్టింపు ఏర్పాట్లు చేసి ఆకట్టుకున్నారు. శనివారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, లైటింగ్ వంటి ప్రత్యేక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం కొనసాగించారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడిశెట్టి ప్రవీణ్, ఉత్సవ కమిటీ హిందూ శ్రీశైలం, ఉపాధ్యక్షుడు టిల్లుయాదవ్, ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, మస్న మురళీధర్, మధు, సింగం రవి, గుండ్రాతి కుమార్‌గౌడ్, సాంబ, పాతకోట శివ, అజయ్, రాకేశ్,గుజ్జరి పవన్, నిఖిల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఆనందోత్సవాల మధ్య సద్దుల బతుకమ్మ సంబరాలు

కొందుర్గు, అక్టోంబర్ 21, (ప్రభాతవార్త) :

సద్దుల బతుకమ్మ సంబరాలను మహిళలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ ఉమమహేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ నర్సింహ్మ స్వామి ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు చేసి సాయంత్రం రంగురంగుల పూలతో ఆలంకరించిన బతుకమ్మలను మధ్యలో పెట్టి బతుకమ్మ ఆట సంబరాలను జరుపుకున్నారు. అలాగే కౌండిన్య మహిళ సంఘం, ముదిరాజ్ మహిళా సంఘం, మున్నూరు కాపు, కుర్మ, వాల్మీకి, మహిళా సంఘాల ఆధ్వర్యంలో కూడా బతుకమ్మ ఆటలను ఆడుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ పద్ధతిలో ముస్తాబు అయ్యి దండియా, కొలాటాలతో పాటు వివిధ సంస్కృతిక ఆటలను పాటలను పాడుకున్నారు. ఇంకా మండలంలోని రేగడి చిల్కమర్రి, ముట్పూర్, చిన్న ఎల్కిచర్ల, గంగన్నగూడెం, తంగళ్లపల్లి, విశ్వనాథ్‌పూర్, లాలాపేట్, టేకులపల్లి, పర్వతాపూర్, గ్రామాలల్లో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా బతుకమ్మ ఆటలను ఆడుకున్నారు. రాత్రి ఆయా గ్రామాలలో చివరన గల చెరువులు, కుంటల వద్దకు వెళ్లి బతుకమ్మకు పూజలు చేసి వెళ్లి రావమ్మ బతుకమ్మ అంటూ నీటిలో వదిలేశారు.

ఘనంగా వెన్నముద్దల బతుకమ్మ పండుగ

బతుకమ్మలతో చిన్నారులు

బొంరాస్‌పేట్,అక్టోబర్21,ప్రభాతవార్త ; బొంరాస్‌పేట్ మండల పరిధిలోని తుంకిమెట్ల,దేవులనాయక్ తాండలో ఎనమిదవ రోజు వెన్నముద్దల బతుకమ్మ పండుగను మహిళలలు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో మహిళలలు బతుకమ్మను తయారు చేసి ఒకచోటుకు చేర్చి మహిళలు,చిన్నారులు ఉత్సహంగా పాటలుపాడి ఆటలు ఆడారు. అనంతరం సమీపంలోని చేరువులలో బతుకమ్మను నిమర్జనం చేశారు. తుంకిమెట్ల గ్రామంలో ఆన్నదాన కార్యక్రమం నిర్వహించిన నిర్వహకులు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

హస్తం గూటికి చేరిన బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

కొడంగల్,అక్టోబర్ 21ప్రభాతవార్త

కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దౌల్తాబాద్,మద్దూర్ మండలాల పరిధిలోని చల్లూపూర్,గాజులకుంట తండా,దంలా తండా,పొర్లకుంట తండా,పల్లెగడ్డ తండా తదితర గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సుమారు 100 మంది పెద్ద ఎత్తున కాంగ్రేస్ పార్టీలో చేరారు.శనివారం స్థానిక టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్వగృహంలో కాంగ్రేస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సమక్షంలో వారంతా కాంగ్రేస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతు కొడంగల్ అభివృద్ది కేవలం రేవంత్‌రెడ్డితోనే సాధ్యమని,ప్రస్తుత ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అభివృద్దిని పట్టించుకోలేదని విమర్శించారు.కాంగ్రేస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీల పట్ల ప్రజలు ఆసక్తిని కనబరుస్తున్నారని పేర్కొన్నారు.

కొడంగల్ ఎన్నికల బరిలో సీపీఐ పార్టీ

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

కొడంగల్,అక్టోబర్ 21ప్రభాతవార్త

త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ అసెంబ్లీ స్థానంలో సీపీఐ పార్టీ బరిలో నిలువనుందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు.కొడంగల్‌లో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అనుసరించాల్సిన విషయాలపై శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని 8 మండాలల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి ఎన్నికల బరిలో నిల్చుటకై తీర్మాణం చేశారు.పార్టీ దౌల్తాబాద్ మండల బాధ్యులు మూతుల రాజు అధ్యక్షతన వహించిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఇందనూర్ బషీర్,నారాయణపేట్ జిల్లా సహాయ కార్యదర్శి చౌదాపూర్ శ్రీనివాసులు,నియోజకవర్గ కార్యదర్శి మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో వివిధ మండలాల కార్యదరు ్శలు శ్యాంసుందర్, కావలి లక్ష్మణ్,కురువ మల్లప్ప,కొత్తపల్లి మండల కార్యదర్శి రాజిరెడ్డి,వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి అబ్దుల్ రహీం,ఐవైఎఫ్ ముస్తాఫా,మహిళా నాయకులు చెన్నారం అనంతమ్మ,నీటూర్ సర్పంచ్ సున్నపు వెంకటప్ప,గుండప్ప,ఎర్ర రాజు,మొగులప్ప,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ



అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

తెలంగాణను దోచుకుతింటున్న కేసిఆర్ కుటుంబం
కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి చంద్రశేఖర్

ఝరాసంగం, అక్టోబరు 21, ప్రభాతవార్త: కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను కల్వకుంట్ల కుటుంబం దోచుకుతింటోందని మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆగం చంద్రశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. వస్తున్నా... మీ కోసం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని వనంపల్లి, పుర్య నాయక్ తండా, కక్కరవాడ గ్రామాల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చంద్రశేఖర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో చంద్రశేఖర్ మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు ఓటేస్తే దొంగ మంత్రి హరీష్‌రావు చేతికి తాళం ఇచ్చినట్లేనని ఆరోపించారు. జహీరాబాద్ ప్రాంతంలో కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి చెందిందని, బిఆర్ఎస్ హయాంలో ఏం చేశారో ప్రకటించాలని ప్రశ్నించారు. గత ఎన్నికల సందర్భంగా చేసిన హామీలనే నెరవేర్చని బిఆర్ఎస్ ఇప్పుడు కొత్తగా హామీలు ఇవ్వడం ప్రజలను మోసం చేయడం కాదా అన్నారు. కేసిఆర్ కుటుంబం అవినీతి రాష్ట్రం దాటి దేశానికి చేరుకుందని వ్యంగంగా విమర్శించారు. ఆయా గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా చంద్రశేఖర్ పార్టీ ఖండువాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి ఉజ్వలారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు హన్మంత్‌రావు పాటిల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఉదయ్‌శంకర్ పాటిల్, ఎంపిపి కటికే దేవదాస్, వైస్ ఎంపిపి మల్లన్న పాటిల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు మోహన్‌రెడ్డి, నర్సింలు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

జహీరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: పట్టణంలోని వసంత్ విహార్, దత్తగిరి, ఆదర్శనగర్, వాసవి కల్యాణ మండపంలో కాలనీలతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సాయంత్రం ఆయా చోట్ల అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు. బతుకమ్మలను బావుల్లో, చెరువ్లో పూజలు నిర్వహించి నిమర్జనం చేశారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు

ఎమ్మెల్యే జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

కొండాపూర్, అక్టోబరు 21, ప్రభాతవార్త: మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన మండల ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు విజయ భాస్కర్‌రెడ్డి, సదాశివపేట మార్కెట్ కమిటి చైర్మన్ సుడకుల కృపాకుమార్‌లు తమ అనుచరులతో (100 మంది) శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. పార్టీలో చేరిన నాయకులను సం పలికారు. ారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) పార్టీ ఖండువాలు కప్పి స్వాగతం పలికారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని, అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీ పథకాలను వెను వెంటనే అమలు చేస్తామని జగ్గారెడ్డి వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శంభు లింగేశ్వర ఆలయంలో బిజెపి పూజలు

శంభులింగేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న బిజెపి నాయకులు

సదాశివపేట, అక్టోబరు 21, ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ శంభు లింగేశ్వర ఆలయంలో శ్రీ జోగులాంబ సేవాసదన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో శనివారం భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణపతి హోమం, లక్ష్మీ హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు (అన్నదానం) అందచేశారు. కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి అసెంబ్లి ఇంచార్జి రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, కౌన్సిలర్ ఓదెల మాణిక్‌రావు, తోట చంద్రశేఖర్, వీరన్న, ముత్తిరెడ్డి, శ్రీశైలం యాదవ్, కోల వెంకటేశం, ఏసన్న గారి శ్రీశైలం, సంగమేష్, శివలింగం, సంతోష్‌స్వామి, నవీన్ స్వామి, ఆకాష్ స్వామి, వీరేష్ స్వామి, నాగరాజ్ స్వామి, ప్రకాష్ స్వామి పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

దుర్గామాతను దర్శించుకుంటున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్ టౌన్, అక్టోబర్ 21 (ప్రభాతవార్త):
గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాతను శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ఎస్.రాజమౌళి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరన్నవరాత్రి వేడుకలు వాడవాడలా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారని, అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాత మండప నిర్వాహకులను అభినందించారు. ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులను అభినందించారు. ఆయన వెంట కౌన్సిలర్ కూరాకుల శ్రీను, ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరాకుల సాయి, నాయకులు శివసాగర్, భక్తులు, నాయకులు తదితరులు ఉన్నారు.

ఖామోష్ అదాలత్ జూరీహై అనేది కఠినమైన ప్రశ్నలను అడిగే పని..
ఖామోష్ అదాలత్ జూరీ హై అనేది కఠినమైన ప్రశ్నలను అడిగే అద్భుతమైన పని అని సౌరభ్ శుక్లా చెప్పారు. 1984 లో వైవిధ్యమైన నటుడు రచయిత దర్శకుడు సౌరభ్ శుక్లా అర్డర్ మిల్లర్ జాన్‌ఒస్బోర్న్ విజయ్ టెండూల్కర్ గిరీష్‌కర్నాడ్ నాటకాలలో ప్రధాన పాత్రలతో తన కళాత్మక జీవితాన్ని వేదికపై ప్రారంభించారు.

దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

అమ్మవారి ఆశీర్వాదం అమీన్‌పూర్ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలి
మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్

అమీన్‌పూర్, అక్టోబర్21 ప్రభాతవార్త: అమీన్‌పూర్ ప్రజలకు అమ్మవారి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్‌లు అన్నారు. శ్రీ దేవి శరన్నవరాత్రులను పుర స్కరించుకొని అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాలను మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్‌లు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఆయా మండపాల నిర్వాహకులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలను కోరారు. ఇప్పటికే ఆయా చెరువుల వద్ద బతుకమ్మ ఘాట్‌లను సిద్ధం చేసినట్లు తెలిపారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా దేవేందర్

రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 21, ప్రభాతవార్త ఃి
భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన సీనియర్ ఏబీవీపీ, బీజెపి నాయకుడు పోలీస్ దేవేందర్ నియామకమయ్యారు. అలాగే పట్టణానికి చెందిన సీనియర్ నాయకుడు చింతల శేఖర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా నియామకమయ్యారు. శనివారం నాడు బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీలో గతంలో సీనియర్ కార్యకర్తలుగా అనేక బాధ్యతలు నిర్వహించిన తమకు మా మీద నమ్మకంతో ఇరువురికి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఓబీసీ అధ్యక్షుడు ఆలే భాస్కర్, జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిమ్మనమైన శ్రీనివాస్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ వెల్ముల సిద్దరాములు, రామాయంపేట మండల ఇంచార్జి తీగల శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు దయానందరెడ్డి, కోశాధికారి అల్లాడి రమేష్, నాయకులు శీలం అవినాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివోలను సన్మానించిన ఉల్లెంగల ట్రస్ట్ చైర్మన్

వీవోను సన్మానిస్తున్న ట్రస్ట్ చైర్మన్ ఏకానందం

చేర్యాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త : మండలంలోని ఆకునూరు గ్రామంలో శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ భవాని రుద్రేశ్వర స్వామి ఆలయంలో శనివారం రోజున మండల వ్యాప్తంగా ఉన్న వీవో అధ్యక్ష,కార్యదర్శులను ఉల్లెంగల సేవ ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగల ఏకానందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి పసుపు, కుంకుమలను అందించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఏఏంసి డైరెక్టర్ తాటికొండ సదానందం, మాజీ ఎంపిటిసి వేణు, రైతు గ్రామ కో ఆర్డినేటర్ పుప్పాల మహేందర్, వార్డు మెంబర్ రణం ప్రశాంత్, కాలువల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాటలో దాండియా జోష్
గ్రాండ్ దసరా వేడుకలు.... సృజనాత్మక విద్యార్థులు

దాండియా జోష్‌లో విద్యార్థులు

పటాన్‌చెరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త: నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం హైదరబాదులోని గీతం డిమ్డ్ యునివర్సిటీ విద్యార్థులు దాండియా జోష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దసరా వేడుకల్లో భాగంగా ఈ ఉత్సాహభరితమైన వేడుక నిజమైన స్ఫూర్తిని ప్రదర్శించడమే కాకుండా అన్ని వర్గాల విద్యార్థులను ఒక చోట చేర్చింది. ప్రాంగణం అంతా ఉత్సాహభరితమైన వాతావరణంలో నిండిపొయి విద్యార్థుల సందడి నెలకొంది. దుర్గామాత పూజతో ప్రారంభమైన దాండియా నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. రంగురంగుల సంప్రదాయ వేషదారణలతో వచ్చిన విద్యార్థులు ఐక్యంగా సంబరాలు చేసుకొని ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో నవరాత్రి ఉత్సవాలే కాకుండా విద్యార్థులు తమ ఆందోళనలు మర్చిపోయేలా చేస్తుందని స్టూడెంట్ లెఫ్ట్ సీనియర్ మేనేజర్ సమీర్ ఖాన్ అభిప్రాయపడ్డారు. పాపాలు లేదా చేదు గుణాలు పోవాలంటే దరసార ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటూ విద్యార్థులు తమ ఆనందాన్ని అనుభవించే వాతావరణాన్ని కల్పించాలన్నారు. విద్యార్థులు తమ నాట్య కౌశలాన్ని ప్రదర్శించి పండుగల మధుల జ్ఞాపకాలతో చిరునవ్వులు చిందిస్తూ ఇంటికి వెళ్లారు. ఈ వేడుకల నిర్వహణ గీతం విద్యార్థులకు సమగ్ర విద్యను అందించడానికి మరియు వారి ప్రతిభను అభిరుచులను పెంపొదించడానికి కట్టుడి ఉందని చూపిస్తుంది. దాండియా వంటి సృజానాత్మకత వేడుకలు నిర్వహించడం ద్వారా సాంస్కృతిక వైవిద్యాన్ని ప్రోత్సహించడం విద్యార్థులలో తమకంటూ ఒక భావాన్ని కలిగించడం.

వర్గల్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

వర్గల్, అక్టోబర్ 21 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు వర్గల్ మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం ఆడపడుచులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, యువతులు ఉదయాన్నే లేచి వ్యవసాయ క్షేత్రాలకు వెళ్ళి గునుగు, తంగేడు, బంతి తదితర పూలను తీసుకువచ్చి బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం నూతన వస్త్రాలు ధరించి వర్గల్‌లోని వేణుగోపాలస్వామి దేవాలయం ప్రాంగణంలో బతుకమ్మలను ఒక చోట పెట్టి పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలు ఆడారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా మహిళలు, చిన్నారులు బతుకమ్మ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం గ్రామ శివారులోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి ఆడపడుచులు గ్రామాలకు చేరుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. బతుకమ్మ సంబరాలలో భాగంగా స్థానిక చెరువు వద్ద సర్పంచ్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గౌరారం ఎస్ఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక బందోబస్తు చేపట్టారు.

మాట్లాడుతున్న మెదక్ అసెంబ్లీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు

రామాయంపేటలో మైనంపల్లి రోహిత్ పర్యటన

రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 21, ప్రభాతవార్త ఃి
మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. శనివారం నాడు రోహిత్‌రావు రామాయంపేట మున్సి పాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతకు ముందు ఆయన మండలంలోని సుతార్‌పల్లి, శివాయి పల్లి, ప్రగతి ధర్మారం గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాలలోని కార్యకర్తలు, ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం సుతార్‌పల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ లక్ష్మీనర్సవ్వతో పాటు 200 మంది రోహిత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మైనం పల్లి రోహిత్ రావు మాట్లాడుతూ తనకు ఒకసారి మెదక్ ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా తయారు చేస్తాన న్నారు. కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. తమ గ్రామాలకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఏ విధమైన అభివృద్ధి చేయలేదని పలువురు మహిళలు ఆయనతో చెప్పగా, మార్పు అనేది ఉండాలని కొత్తవారికి అవకాశం ఇచ్చి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్‌రావు, పల్లె రాంచం దర్‌గౌడ్, రమేష్‌రెడ్డి, వెంకుగారి శ్రీధర్‌రెడ్డి, విప్లవ్‌కుమార్, ఎంపీటీసీ నాగులు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్ పాల్గొన్నారు.

శివ్వంపేటలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

కొత్తపేటలో సర్పంచి సాన్వి రమాకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

శివ్వంపేట, అక్టోబర్21 ప్రభాతవార్త: తెలంగాణలో సంప్రదాయబద్ధంగా జరుపుకునే బతుకమ్మ పండుగను శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. అత్తగారింటికి వెళ్లిన ఆడపడుచులు పుట్టింటికి వచ్చి నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని సందడి చేశారు. వివిధ గ్రామాల్లో జరిగిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు ఆడపడుచులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త, సర్పంచి స్వాని రమాకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, శివ్వంపేట మాజీ సర్పంచి స్రవంతి నవీన్‌కుమార్ గుప్త బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ఆడపడుచులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా శివ్వంపేట మండల కేంద్రంలో జెడ్పీటీసీ మహేష్‌గుప్త, స్థానిక సర్పంచి శ్రీనివాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో భారీ బతుకమ్మ కటౌట్లు ఏర్పాటు చేశారు.

ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని ఉండేది పోలీస్ ఒక్కడే

చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను అందిస్తున్న పోలీసులు

చేర్యాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త : ప్రపంచమంతా నిద్రపోయిన పోలీసు ఒక్కడే మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటాడని చేర్యాల సిఐ సత్య నారాయణరెడ్డి తెలిపారు.శనివారం పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపానికి పోలీసులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎండ,వాన,పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగలకు కూడా దూరంగా ఉండి నిరంతరం ప్రజల కోసం పని చేసే వారే పోలీసని ఆయన తెలిపారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో చేర్యాల ఎస్సై యూ. భాస్కర్‌రెడ్డి, రామ్మోహన్, కొమురవెళ్ళి ఎస్ఐ నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారికి కాషాయపు కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానిస్తున్న దృశ్యం

బిజెపిలో చేరిన యువకులు

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:
త్వరలో తెలంగాణలో జరిగే ఎన్నికల్లో కాషాయపు జెండా ఎగరడం ఖాయమని బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. నారాయణరావుపేట మండల పరిధిలోని బుగ్గ రామేశ్వర స్వామి అలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాటిండ్ల గ్రామానికి చెందిన 50 మంది యువకులు బిజెపిలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిద్దిపేటతో పాటు రాష్ట్రంలో బిజెపి ఈ సారి సత్తాచాటుతుందన్నారు. అమృత్ పథకంలో భాగంగా కేం ద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే సిద్దిపేటలో అభివృద్ధి జరిగిందన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించడం లేదని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు అరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రధాని మోడీ తెలంగాణకు వస్తే సిఎం కెసిఆర్‌కు వణుకు పడుతుందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మె పరిస్థితుల్లో లేరన్నారు. తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజేశం, రమేష్‌గౌడ్, బాపురెడ్డి, దేవరాజు, బాబు, రాజనర్సు, ధర్మపురి, స్వామి, నగేష్, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

చిన్నకోడూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త: క్రీడలు మానసికొల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని ఎంపిటిసిల మండల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్‌లు అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో ముదిరాజ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను వారు శనివారం ప్రారంభించి మాట్లాడారు. యువత క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రీడల్లో గెలుపొటములు సహజమన్నారు. ఓటమిని సూ ్ఫర్తిగా తీసుకొని తిరిగి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. క్రీడాకారులకు తమ వంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తామన్నారు. ఉప్పరమేన శంకర్,చెరుకు శ్రీకాంత్, కోరమేన సుధాకర్, గుడిపల్లి వికాస్, ఏయ్య ప్రసాద్, కుందేళ్ల శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ముదిరాజ్ జెఎసి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

జిల్లా ముదిరాజ్ జెఎసి నూతన కార్యవర్గం

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :
సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల ముదిరాజ్ కన్వెన్షన్ హాల్‌లో శనివారం పట్టణ అధ్యక్షులు మిద్దె రవి ముదిరాజ్ అధ్యక్షతన జిల్లా ముదిరాజ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజకీయ పార్టీలకు అతీతంగా సిద్దిపేట జిల్లా ముదిరాజ్ జెఎసి కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ముదిరాజ్ జెఎసి చైర్మన్‌గా గజ్వేల్‌కు చెందిన గుంటుక శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా గుల్ల మధు, చుక్క అంజనేయులు,మోత్కు శ్రీనివాస్, పోచయ్య, ప్రధాన కార్యదర్శులుగా సిద్దరబోయిన శ్రీనివాస్, కిష్టపురం లక్ష్మణ్, తాటికొండ రమేష్, చంద్రమౌళిలను ఎన్నుకున్నారు. సంయుక్త కార్యదర్శిగా బోనగిరి గణపతి, నాయిని కృష్ణ, మంతురి బాబు, ఉడుత రాజు, రేచబోయిన బాలచంద్రం, ప్రత్యేక సలహాదారులుగా తుపాకుల మురళి, తొట్ల మల్లేశం, సోషల్ మీడియా కన్వీనర్‌గా సూతరి రాజు, ప్రచార కార్యదర్శ్లుగా పిట్ల నరయేష్,కర్నాల శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్, మండల అధ్యక్షులు పిల్లి నారాయణ, అప్పిస వెంకటయ్య, తోట్ల పర్శరాములు, గాడిచెర్ల నాగరాజు, జంగిటి నర్సింహులు, రాజవేని రాజు, పుల్లూరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి
టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



దుర్గామాతను దర్శించుకుంటున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

కొల్చారం, అక్టోబర్21 ప్రభాతవార్త: అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని శివాలయంలో దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశంగౌడ్, నాయకులు గోవర్ధన్, మహేశ్వర్‌రెడ్డి, దేవన్నగారి శేఖర్, వడ్ల ప్రభాకర్, ఉప సర్పంచి చెన్నయ్య, జూలకంటి సంగమేశ్వర్, మనోహర్, మురళీధర్, చిన్న రాములు, చౌరిగారి భాస్కర్, తమ్మలి సంతోష్, తమ్మలి రాజు, గొల్ల కిష్టయ్య, మహేశ్వర్‌రెడ్డి, రాజిరెడ్డి, అక్రమ్, సిద్ధిరాములు, గోవర్ధన్, రవీందర్ గౌడ్, ఆశన్నగారి శ్రీశైలం, కుమ్మరి నాగరాజు, ఆకుల సిద్ధిరాములు, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.25వేల సహాయం : ఎంపిపి పాండుగౌడ్

**మర్కుక్, అక్ట

నాయిని చెరువులోకి చేపపిల్లలను వదులుతున్న ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నరసింహులు

మండలంలోని చెరువుల్లోకి 3.50లక్షల చేపపిల్లలు

పుల్కల్, అక్టోబరు 21, ప్రభాతవార్త: ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామాల్లోని చెరువుల్లోకి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం 3లక్షల 50వేల చేప పిల్లలను వదిలారు. చౌటకూరు మండల కేంద్రంలోని నాయిని చెరువులో 6వేలు, పోచంపల్లి గ్రామంలోని పెద్ద ఎరువులో 60వేలు, ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో చేపపిల్లలను వదిలారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గారెల నర్సింలు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే చేపపిల్లలను చెరువులలో విడిచామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఆఫన రంగనాయక్ ఫీల్డ్ ఉమెన్ కృష్ణ, అసిస్టెంట్ ఫీల్డ్‌మెన్ కనకయ్య, ముదిరా జ్ సంఘం నాయకులు సారా రాములు, పండరి, సారా శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న పులిమామిడి రాజు

శ్రీ దుర్గా భవాని మాతను దర్శించుకుంటున్న బిజెపి నేత పులిమామిడి రాజు

సదాశివపేట, అక్టోబరు 21, ప్రభాతవార్త: పట్టనంలోని హట్కారిపేట శ్రీ తుల్జభవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా భవాని మాతను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి పూజలు నిర్వహించిన రాజును మండపం నిర్వాహకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, అయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దీపక్ శేట్, హరీష్, సోమ శంకర్, పిఎంఆర్ యువసేన నాయకులు, ఉత్సవ కమిటి నిర్వాహకులు పాల్గొన్నారు.

పాత నేరస్థులకు ఠాణాలో కౌన్సిలింగ్

పాత నేరస్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ నరేష్

జహీరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: రానున్న శాసన సభ ఎన్నికలను పురష్కరించుకుని గ్రామాల్లో ప్రశాంతంగా పోలింగ్ సాగేందుకు పాత నేరస్థులకు శనివారం చిరాగ్‌పల్లి పోలీసు ఠాణాలో ఎస్ఐ నరేష్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎన్నికలను పురష్కరించుకుని నాయకుల ప్రలోభాలకు లోనై గ్రామాల్లో అలజడులు సృష్టించకూడదని సూచించామన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు ముగిసేలా తమ వంతు సహకరించాలని పేర్కొన్నట్లు వివరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది.పాత నేరస్థులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బైక్ ఢీ.. ఒకరు మృతి
మరొకరికి తీవ్ర గాయాలు

అల్లాదుర్గం, అక్టోబర్ 21, ప్రభాతవార్త : అతివేగం, అజాగ్రత్తతో బైక్ నడుపుతూ ప్రమాదానికి గురై వ్యక్తి మృతిచెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్న ఘటన అల్లాదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని బహిరన్‌దిబ్బ గ్రామ శివారులో శనివారం చోటుచేసుకుంది. అల్లాదుర్గం గ్రామానికి చెందిన మద్దూరి కృష్ణగౌడ్ (30) అనే వ్యక్తి తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి వస్తుండగా తిరుగు ప్రయాణంలో ట్రాక్టర్‌ను ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అతనితో కలిసి వెళ్లిన వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా అతనిని స్థానికులు 108 వాహనంలో ప్రభుత్వ జోగిపేట ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

రామాయంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త : రామాయంపేట మండలం వెంకటాపూర్‌లో బాధిత కుటుంబానికి సంఘ సేవకులు రాజిరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. అనారోగ్యంతో చనిపోయిన బాలమల్లు కుటుంబానికి ప్రముఖ సంఘ సేవకులు వెంకుగారి రాజిరెడ్డి అండగా నిలిచారు. పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మనోధైర్యం నింపారు. శనివారం బాలమల్లు చనిపోగా ఆకుటుంబాన్ని ఆయన పరామర్శించారు.

మిరప పంటలో తామర పురుగులు దాడిని తిప్పికొట్టే ఉత్పత్తులను ఉపయోగించండి

గత సంవత్సరం భారతదేశంలోని దక్షిణాది రాష్ట్రాలలో 50 నుంచి 80 శాతం మిరప పంటలను ప్రభావితం చేసినది తామరపురుగు (త్రిప్స్). రసం పీల్చే కీటకాల్లో అతి ముఖ్యమైన గ్రూప్‌లలో ఈ త్రిప్స్ ఒకటి. ఏపి, తెలంగాణ మరియు కర్ణాటలోని మిర్చి రైతులకు సంభావ్య ముప్పుగా ఇది కొనసాగుతోంది. ప్రపంచ మిర్చి ఉత్పత్తిలో భారతదేశం దా దాపు 36 శాతం వాటను కలిగి ఉన్నందున త్రిప్స్‌పై సమర్థ వంతంగా పని చేసే ఉత్పత్తులను వాడడం ద్వారా పంటను తెగుళ్లు మరియు కీటకాల నుంచి రక్షించడం చాలా ముఖ్యం. ఈ ప్రతిప్స్ ప్రధానంగా ఆకుల దిగువ భాగం మరియు పువ్వుల వంటి పునరుత్పత్తి భాగాల వద్ద ఎక్కువగా కనిపిస్తుంటాయి.

అడ్మిషన్లను ప్రారంభించిన అజీమ్ ప్రేమ్‌జీ

బెంగుళూరులోని అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లామా ఇన్ ఎడ్యుకేషన్-ఎడ్యుకేషనల్ అసెస్ మెంట్ ప్రోగ్రామ్ కోసం అడ్మిషన్లను ప్రారంభించింది. ఈ ఒకసంవత్సర పార్ట్‌టైమ్ ప్రోగ్రామ్ అసెస్‌మెంట్‌ల డొమైన్‌లో సిద్ధాంతం అభ్యాసం సమతుల్య మిశ్రమం ఇది ఆన్‌లైన్ క్యాంపస్ భాగాలను కలిపి బ్లెండెడ్ మోడ్‌లో అందించబడుతుంది.

మైనార్టీల జీవితాల్లో నవశకానికి బిఆర్ఎస్ నాంది

మైనార్టీల సమ్మేళనంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

దర్గాలో దట్టీ కప్పుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, అక్టోబరు 21, ప్రభాతవార్త: మైనార్టీల ఆత్మబంధువు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి రామచంద్రాపురం డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ మైనార్టీల సమ్మేళనానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. విద్యా, వైద్య ఉపాధి రంగాల్లో బిఆర్ఎస్ మైనార్టీలకు పెద్ద పీట వేసిందని గుర్తు చేశారు. సొంత నిధులతో 100కు పైగా మజీదులు, ఆశ్రిర్ఖానా, మైనార్టీ ఫంక్షన్ హాల్‌లు, దర్గాలను నిర్మాణం చేశామని పేర్కొన్నారు. అంతకు ముందు భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిఆర్ఎస్‌కు ముందు పాలించిన పార్టీలు మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించాయని విమర్శించారు. మైనార్టీల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. షాడీ ముబారక్‌ను అమలు చేసి పేద మైనార్టీ ఆడ బిడ్డల నిఖాకు పూనుకున్నారన్నారు. ఎన్నికల అనంతరం రామచంద్రాపురంలో 3 కోట్ల రూపాయలతో ఆధునిక వసతులతో ఫంక్షన్ హాల్‌ను నిర్మాస్తామని హామి చేశారు. శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మరో మారు అవకాశం కల్పించాల్సిన అవసరం నియోజక వర్గ ప్రజలపై ఉందన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు బూరుగడ్డ పుష్పనగేష్, సింధూ ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు ఐలేష్, సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, మాజీ జడ్పీటిసి సభ్యులు, నాయకులు జమీల్, మెరాజ్ ఖాన్, కృష్ణకాంత్, సోహైల్, యాదయ్య, లల్లు, కుత్బుద్దీన్, చాంద్, గౌస్, మైనార్టీ మత పెద్దలు పాల్గొన్నారు.

హెచ్‌సిఎ అధ్యక్షులు జగన్‌మోహన్‌రావును సన్మానిస్తున్న దృశ్యం

హెచ్‌సిఎ అధ్యక్షులు జగన్‌మోహన్‌రావుకు ఘన సత్కరం

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త : హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైనా ఏ.జగన్‌మోహన్‌రావును సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్ శనివారం హైదారాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. జగన్‌మోహన్‌రావు అధ్వర్యంలో హెచ్‌సిఎ మరింత అభివృద్ధి చెందడంతో పాటు క్రికెట్ క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని కలకుంట్ల మల్లికార్జున్ పేర్కొన్నారు. సిద్దిపేట క్రీడాభివృద్ధికి కృషి చేయాలని హెచ్‌సిఎ అధ్యక్షున్ని కోరినట్లు తెలిపారు. సిద్దిపేట క్రికెట్ స్టేడియాన్ని మంత్రి హరీష్‌రావు ఎంతో అభివృద్ధి చేశారని హెచ్‌సిఎ అధ్వర్యంలో సిద్దిపేట నుంచి క్రీడాకారులు రంజీ, భారత జట్టులో చోటు దక్కేలా ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. హెచ్‌సిఎ అధ్వర్యంలో సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో పలు క్రికెట్ టోర్నిలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టేడియంను మరింత అభివృద్ధి చేయడానికి సహకరించాలని కోరినట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు జమ్ములాల్ తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

కొహెడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త : మండల పరిధిలోని కూరెల్ల గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు సర్పంచ్ గాజుల రమేష్ శనివారం బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా తన స్వంత ఖర్చులతో నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల శ్రమ ఎంతో ఉంటుందన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఎంత సేవ చేసిన తక్కువేనని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కేతిరెడ్డి బాలిరెడ్డి, తాళ్లపల్లి ఎల్లయ్య, వార్డు సభ్యులు గాజుల రవీందర్, కొనవెని మంజుల రాజు,ఈగ మల్లయ్య, గ్రామస్తులు బత్తిని వెంకన్న, చేపూరి సుధాకర్, చేపూరి ముత్యం, ముంజ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఎంపిపి

ఎంపిపికి ఏకగ్రీవ తీర్మాణం అందజేస్తున్న దృశ్యం

చిన్నకోడూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త : కాంగ్రెస్ అధికారంలో ఉన్న 60 యేండ్లలో జరగని అభివృద్ధి బిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తొమ్మిదిన్నర యేండ్లలో చేసి చూపించిందని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఓబూలాపూర్ గ్రామ అంబేద్కర్ మాదిగ యువజన సంఘం సభ్యులు మంత్రి హరీష్‌రావుకే తమ మద్దతు అంటూ శనివారం ఏకగ్రీవ తీర్మాణం చేసి అందించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ ప్రాంతంలోని బీడువారిని పంట పొలాలను సస్యశ్యామలం చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కు, మంత్రి హరీష్‌రావుకే దక్కుతుందన్నారు. మంత్రి హరీష్‌రావు సిద్దిపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. రోజు రోజుకూ బిఆర్ఎస్‌కు, మంత్రి హరీష్‌రావు మంచి ఆదరణ లభిస్తుందన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి నిరంతరం పరితపించే మంత్రి హరీష్‌రావుకు, బిఆర్ఎస్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, గంగాపూర్ సొసైటీ చైర్మన్ కనకరాజు, ఎఎంసి వైస్ చైర్మన్ ములకల కుంటయ్య, నాయకులు కొండం రవీం దర్‌రెడ్డి, సర్పంచ్ ఐలయ్య, ఎంపిటిసి పద్మమల్లేశంగౌడ్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

నర్సాపూర్, అక్టోబర్ 21.ప్రభాతవార్త: నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్ఠలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను భక్తులు చేత ఆలయ పూజారి రాధాకృష్ణశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం అన్నదాతలు భక్తుల అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలి: ఎమ్మెల్యే

నారాయణఖేడ్, అక్టోబర్ 21 ప్రభాతవార్త: భారస కార్యకర్తలు, నాయకులు, కష్టపడి సైనికుల్లా పని చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో నారాయణఖేడ్ మండల భారస కార్యకర్తరల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. మూడోసారి ముచ్చటగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎంగా పదవి చేపట్టబోతున్నట్లు స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగా రైతుల కొరకు రైతుబీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్, కేసిఆర్ కిట్, దళిత బంధు, బిసీ బందు, మైనార్టీ బందు, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలో గత కాంగ్రెస్ నాయకులు ఓట్లు దండుకున్నారే తప్ప ఈ ప్రాంతం అభివృద్ధి గురించి పట్టించుకోలేదని అన్నారు. తెరాస ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేశామన్నారు.రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో భారస పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ ఛైర్మన్ రుబినా నజీబ్, వైస్ ఛైర్మన్ పరశురాం, ఎ.ఎం.సీ వైస్ ఛైర్మన్ విజయ్ బుజ్జీ, మండల పార్టీ అధ్యక్షులు పరమేశ్వర్, పట్టణ అధ్యక్షులు నగేష్, జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, ఎంపీపీ తనయులు రమేష్‌చౌహాన్, సత్యపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం కృషి చేయాలి
దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి

వడ్డేపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్తలతో మామిడి మోహన్‌రెడ్డి

రాయపోల్,అక్టోబర్21 ప్రభాతవార్త : బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి లు కార్యకర్తలకు సూచించారు. శనివారం రాయపోల్ మండల పరిధిలోని వడ్డేపల్లి బీఆర్ఎస్ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ మెనిఫెస్టో చూస్తేనే కాంగ్రెస్, బిజెపిలకు వణుకు పుడుతుందన్నారు. కాంగ్రెస్, బిజెపి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రాబోయే ఎన్నికల్లో దుబ్బాకలో కొత్త ప్రభా కర్‌రెడ్డిని భారీ మెజారిటితో గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్, రైతుబంధు మండల అధ్యక్షులు రేకుల మున్నా,ఎంపీటీసీ ప్రభాకర్,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప దయాకర్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెయింటర్ రవి, జిల్లా యువజన విభాగం నాయకులు రాజేశ్వర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ చిరంజివి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగం, రైతుబంధు గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులు నైముల,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లోలో ఘనంగా సద్దుల బతుకమ్మ పండగ

పెద్దచింతకుంట గ్రామంలో బతుకమ్మ ఆటలు ఆడుతున్న ఆ గ్రామ మహిళలు తదితరులు

నర్సాపూర్, అక్టోబర్ 21.ప్రభాతవార్త: నర్సాపూర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో బతుకమ్మల పండగను మహిళలు ఘనంగాజరుపుకున్నారు.ఈ సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని శివాలయం వద్ద, చిల్‌డ్రన్ పార్క్‌లో, పట్టణంలోని వివిద కాలనీలో ఈ బతుకమ్మలు ఉంచి మహిళలు బతుకమ్మ ఆటలను ఆడారు. బతుకమ్మలను నర్సాపూర్‌లోని రాయారవు చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది. కాగా ఈ చెరువు సమీపంలో ఉన్న హనుమాన్ ఆలయంవద్ద నర్సాపూర్ మున్సిపల్ అధ్వర్యంలో బతుకమ్మలను ఉంచడానికి మరియు నిమజ్జనం చేయడానికిగాను అన్ని వసతులను ఏర్పాటు చేయడం జరిగింది.ఇక్కడ మహిళలందరు గౌరమ్మకు పూజలు చేశారుఈ మేరకు శివాలయం వద్ద బతుకమ్మలను , చిల్‌డ్రన్ పార్క్ వద్ద ఉంచిన బతుకమ్మలను మరియు ఇతర కాలనీల్లో బతుకమ్మలను ఉంచిన మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ, బతుకమ్మ ఆటలు ఆడుతు ఎంతో ఆనందంగా సంతోషంగా జరుపుకున్నారు. అనంతరం నర్సాపూర్ పట్టణంలోని అన్నిబతుకమ్మలను రాయరావు చెరువులో విడిచిపెట్టడం జరిగింది. ఈసందర్భంగా మహిళలు పోయిరా బతుకమ్మ పొనగంటికి.. మళ్లి వచ్చెసరికి మాఇంటికి అంటు గౌరమ్మ పాటలు పాడి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఇదిలా వుండగా నర్సాపూర్ మండల పరిధిలోని పెద్దచింతకుంట, చిప్పల్‌తుర్తి, జక్కపల్లి అచ్చంపేట, గొల్లపల్లి, లింగాపూర్,తుజాల్‌పూర్ తదితర గ్రామాల్లో ఈ బతుకమ్మలను పేర్చి గ్రామంలోని చావిడీల వద్ద ప్రధాన కూడళ్ళలో బతుక్మలను ఉంచి మహిళలు పెద్ద ఎత్తున తరిలి వచ్చి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలు ఆడుతూ గౌరమ్మ తల్లిని మనసార పూజించి గ్రామాలోని చెరువులో వదిలి పెట్టడం జరిగింది, ఈమేరకు మహిళలు అందరు సంతోషాలతో ఈ బతుకమ్మ పండగను ఘనంగా జరుకున్నారు.

మాజీ మంత్రి చంద్రశేఖర్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లుక్మాన్

కాంగ్రెస్‌లో చేరిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్

జహీరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త: జహీరాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లుక్మాన్ తన అనుచరులతో శనివారం మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి ఆగం చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణంలోని ఎస్‌బిహెచ్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ లుక్మాన్, బిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు బషీరుద్దీన్, నాయకులు సత్తార్, షామా ఖాన్, ముసాఖాన్, అక్బర్, పాషా, దశరథ్ తదితరులను కాంగ్రెస్ ఖండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, మైనార్టీ నాయకులు ఎంజి రాములు యాదవ్, ఖాజామియా జుబేర్, ఇస్మాయిల్, మురళీకృష్ణగౌడ్, జమీలోద్దిన్, అనంత్ నవీన్‌కుమార్, శ్రవణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరికలు



బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్న వివిధ పార్టీల నాయకులు

తొగుట,అక్టోబర్ 21, ప్రభాతవారత : అభివృద్ధి, సంక్షేమం, బిఆర్ఎస్‌తోనే సాధ్యమని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాంపూర్ వడ్డెర కాలనీకి చెందిన 40 మంది బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అయా పార్టీలకు రాజీనామాలు చేసి శనివారం ఎంపి సమక్షంలో బిఆర్ ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలో కాంగ్రెస్, బిజెపికి ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లే అవుతుందన్నారు. పేదల కోసం నిరం తరం శ్రమిస్తున్న బిఆర్ఎస్‌కు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జీడిపల్లి రాందెడ్డి, దోమల కొమురయ్య, జంగిటి బిక్షపతి, తగరం ఆశోక్, అనిల్, శేరిపల్లి మల్లేశం, నాగరాజు, లచ్చయ్య, నర్సింలు, కనకరాజు, వెంకటేష్, వెంకటి, స్వామి పాల్గొన్నారు..

బిజెపిలో పలువురు చేరిక

బిజెపిలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే రఘునందన్‌రావు

రాయపోల్,అక్టోబర్21 ప్రభాతవార్త : రాయపోల్ మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కిష్టయ్య,నాయకులు సూర్ణ బిక్షపతి, సూర్ణ శ్రీనివాస్‌లు బిజెపి పార్టీలో చేరారు.వారికి శనివారం దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బిజెపితోనే గ్రామా ల అభివృద్ధి సాధ్యమన్నారు.దుబ్బాకలో బిజెపి పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు..కార్యకమంలో రాయపోల్ మాజీ సర్పంచ్ సింగరబోయిన స్వామి,మన్నె ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విడాకుల చట్టాలపై ప్రజలకు అవగాహన

నర్సాపూర్, అక్టోబర్ 21 .ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతంలో పెద్దల సమక్షంలో నోటరీలు, బాండ్ పేపర్ల పైన తెల్ల కాగితాల పైన రాసుకున్న విడాకుల ఒప్పంద పత్రాలు చట్టరిత్యా చెల్లవని నర్సాపూర్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూరి కె.అనిత పేర్కొన్నారు. శనివారం మండల్‌లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ అధ్వర్యంలో నర్సాపూర్ కోర్టులో న్యాయవిజ్ఞాన అవగాహన సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి కె.అనిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బార్య భర్తల మధ్య వివాదాలు తలెత్తినప్పుడు కొంత మంది పెద్దల సమక్షంలో నోటరీలు బాండ్ పేపర్లపై తెల్లకాగితాల పై విడాకుల ఒప్పంద పత్రాలు రాసి ఇరువురి దంపతలకు పంచాయతీ చెప్పివిడాకులు ఇప్పిస్తున్నారని అన్నారు. ఎవరైన దంపతులు విడాకులు తీసుకోవాలని అనుకుంటే సంబందిత